క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ చౌరస్తా నుంచి ప్రిన్స్‌కార్నర్ వరకు రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ టవర్స్‌కు మీదికి ఎల్‌టీ లైన్ షిఫ్ట్ చేసే పనుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ చౌరస్తా, మీనానగర్, తాతానగర్, ఏరియా ఆస్పత్రి, కేకే ఆస్పత్రి, పాత గ్రంథాలయం, బ్రిలియంట్ స్కూల్, అజయ్ ఆస్పత్రి ప్రాంతాలలోని గృహాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణం-1, పంతంగి, దామెర అగ్రికల్చర్ ఫీడర్లలో లైన్‌లకు అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపుతో పాటు లైన్ల మరమ్మతు పనులను చేపడుతున్నందున బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ ఆర్.సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గం.30ని. నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి రైతులు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లిలో లయన్స్ క్లబ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లకు ఆస్పత్రికి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజు, బత్తిని క్రిష్ణ, సుధాకర్, లయన్స్ క్లబ్ క్రిష్ణ ప్రసాద్, ఇన్నారెడ్డి, కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి, రామారావు, ముత్యం రెడ్డి, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత


స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశపరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె.శేఖర్, ప్రధానోపాధ్యాయుడు పల్లె మోహన్‌రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, కూరెళ్ల నర్సింహాచారి, లక్ష్మణాచారి, నకిరేకంటి సతీష్, ఉపాధ్యాయులు ఉయ్యాల భిక్షమయ్య, ఇట్టె సోమిరెడ్డి, సువర్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

భువనగిరిటౌన్ : సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న సెలవు ప్రకటించాలని కోరుతూ మంగళవారం గిరిజన గోర్ సేన ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతురావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోరు సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ శ్రీకాంత్ నాయక్, సేన జిల్లా ఉపాధ్యక్షులు దిరావత్ రవి నాయక్, వెంకటేష్ నాయక్, బానోత్ నరేందర్ నాయక్, గూగులోత్ నరేందర్ నాయక్, రమావత్ వీరన్న నాయక్, వెంకటేష్ నాయక్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న డీఈఓ కార్యాలయ ఏడీ ప్రశాంత్‌రెడ్డి

భువనగిరి : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ న్యూఇయర్ క్యాలెండర్, డైరీని మంగళవారం డీఈఓ కార్యాలయ ఏడీ ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమయ్య, భిక్షమయ్య, కోశాధికారి పాల్వంచ హరికిషన్,నర్సింహులు, ఉపాధ్యక్షుడు మేకల సూరిబాబు, నాయకులు కల్పన, రవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పచ్చిమట్ల మధార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగయ్య గౌడ్, భూమండ్ల అశోక్, కొల్లూరి బిక్షపతి, బాల్ద సిద్దులు, బాల్ద రామకృష్ణ, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, భూమండ్ల ఇస్తారి, సిద్దులు, మల్లేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

- ఆలనాపాలన లేక శిథిలావస్థలోకి..
- వినియోగించుకోవడంలో అధికారుల వైఫల్యం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్న వైనం


నిరుపయోగంగా ఉన్న జూనియర్ కళాశాల పాత భవనం


వినియోగంలో లేని తహసీల్దార్ కార్యాలయం

బొమ్మలరామారం : మండల కేంద్రంలో ప్రజల అవసరాల కోసం నిర్మించిన పలు ప్రభుత్వ భవనాలు వినియోగంలో లేక నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వాటి ఆలనా పాలన కరువవడంతో భవనాలు దెబ్బతింటున్నాయి. మండలంలో ఇలాంటి భవనాలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. నిరుపయోగంగా మారిన ఈ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలు మారుతున్నాయి. ప్రధానంగా మండల కేంద్రంలో మూత పడిన బీసీ హాస్టల్ భవనంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల, తహసీల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించడంతో పాత భవనాలు ఉపయోగంలోకి లేకుండా పోయాయి. ఈ భవనాలను ఇలాగే వదిలేస్తే శిథిలావస్థకు చేరతాయని అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ భవనాలను ప్రత్యామ్నాయ అవసరాలకు వినియోగించాలని పలువురు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకొస్తే..

నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకొస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. మండల కేంద్రంలోని బస్టాండ్ ఇరుకుగా ఉండడంతో పాటు ఇక్కడ ప్రయాణికులకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే మూతపడిన బీసీ హాస్టల్ భవనాన్ని బస్టాండ్‌గా మార్చి అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే గ్రామ పంచాయతీకి ఆదాయం కూడా వస్తుందని పలువురు అభిప్రాయ పడుతుండగా శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాలను బీసీ హాస్టల్ భవనంలోకి మార్చాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు టౌన్ హాల్ లేదని వినియోగంలో లేని పాత తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని టౌన్ హాల్‌గా మార్చాలని పలువురు కోరుతున్నారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చడంతో ప్రస్తుతం ఆ భవనం నిరుపయోగంగా ఉంది. అయితే మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేసి ఈ భవనాన్ని డిగ్రీ కళాశాలకు వినియోగించాలని పలువురు కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి



నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకురావాలి. ప్రజల అవసరాల మేరకు మార్పు చేస్తే మౌలిక వసతులు సమకూరి మండల కేంద్రం అభివృద్ధికి నోచుకుంటుంది. పాత భవనాలను ఐటీఐ కాలేజ్, పశువుల ఆస్పత్రి, టౌన్ హాల్‌గా మార్చాలని కోరుతున్నాం.

– కట్టా శ్రీకాంత్ గౌడ్, బొమ్మలరామారం

శిథిలావస్థకు చేరుతున్నాయి



మండల కేంద్రంలో పలు ప్రభుత్వ భవనాలు ఉపయోగించకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయి. ఈ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. భవనాలను వినియోగంలోకి తీసుకొచ్చి ప్రత్యామ్నాయ అవసరాల కోసం ఉపయోగించాలని కోరుతున్నాం.

–జూపల్లి భరత్, బొమ్మలరామారం

బాలల హక్కులపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత

భువనగిరి : విద్యార్థి దశ నుంచే బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత అన్నారు. పట్టణంలోని బాగాయత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహం నిషేధం, బాలకార్మిక నిర్మూలన, బాలబాలికలకు ఏర్పాటు చేసిన జాతీయ న్యాయ సేవా పథకం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, పారాలీగల్ వలంటీర్ రాంబాయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపొద్దన్నారు. ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ మన్మథకుమార్, ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ రూరల్: గ్రామాల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రత్యేకాధికారి విషాల్ అన్నారు. మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో మంగళవారం దివీస్ పరిశ్రమ సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో దివీదస్ జనరల్ మేనేజర్ పెంద్యాల సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలి


బొమ్మలరామారం : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: రైతు భరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15వేలు ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పి.. ఇప్పుడు మాట మార్చి మోసం చేశారన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్ బూడిద సురేందర్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాబా, మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్, గునగంటి బాబురావు, కవిడే మహేందర్, పేరబోయిన సత్యనారాయణ, బండి వాసు, వాసం రమేష్, రేపాక స్వామి, కందాల రంగారెడ్డి, అంకం నర్సింహ, అశోక్‌రెడ్డి, బుడిగే నర్సింగరావు, నర్సింహరెడ్డి, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

బొమ్మలరామారం : రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోలగొని వెంకటేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదె బాల్ నర్సింహ, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, రమేష్ నాయక్, భరత్, శ్రీకాంత్ గౌడ్,ప్యారారం రాములు, మహేష్ గౌడ్, శ్రీనివాస్, నాగరాజు, శాంతచారి శ్రీధర్ పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని వినతి


భువనగిరి : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మామ దశరథ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దుర్గపతి లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేదర్ గుప్తా, నాయకులు ఉమా శంకర్ రావు, నీలం రమేష్, రాము, రత్నపురం బలరాం, పట్నం కపిల్, వెంకటేష్, రాజేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సుర్వి వెంకటేశం, బచ్చనబోయిన దేవందర్, సుర్వి రాజు, దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, గిరిబాబు, వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలి


సభ్యత్వం అందజేస్తున్న కోమటిరెడ్డి చంద్రారెడ్డి

ఆత్మకూరు(ఎం): బునాదిగానికాల్వ పనులు పూర్తి చేసి రైతులకు గోదావరి జలాలను అందజేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పల్లెర్ల గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీబీనగర్ మండలం మక్తా అనంతారం నుంచి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 91 కిలో మీటర్ల పొడవున ఉన్న కాల్వ పనులు పాలకుల నిర్లక్ష్యంతో నత్తనడకన సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు వంటిపెంటి గోపాల్‌రెడ్డి, నాయిని రాంరెడ్డి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, కొమ్ము ఎల్లయ్య, రేసు యాదిరెడ్డి, లోడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా, సాంస్కృతికోత్సవాలను విజయవంతం చేయాలి


ఎమ్మెల్యే మందుల సామేల్‌తో అఖిలపక్షం నాయకులు

మోత్కూరు : ఫిబ్రవరి మొదటి వారంలో మోత్కూరు పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రీడా, సాంస్కృతికోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మండల అఖిలపక్షం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రారంభోత్సవాలు, బహుమతి ప్రధానోత్సవాలకు మంత్రులను, ఎంపీని, కలెక్టర్ ఉన్నతాధికారులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, అఖిలపక్షం నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, దామోదర్‌రెడ్డి, చేడె చంద్రయ్య, బొల్లు యాదగిరి, దామరోజు సత్యనారాయణచారి, అవిశెట్టి అవిలుమల్లు, రాజు, సతీష్‌చారి, అయిలయ్య, పైళ్ల యాదిరెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్, ఎస్.ఎన్.చారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

మున్సిపల్ కేంద్రంలో టీయూ ఎఫ్ఐడీసీ నిధులతో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహర, ఏఈ సురేష్, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ ఉన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


భువనగిరి: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


మోటకొండూర్‌లో..


ఆలేరు: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


రాజాపేటలో..

భువనగిరి: హైదరాబాద్‌లోని నాంపల్లిలో బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా , మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు ఉమాశంకర్‌రావు, విజయకుమార్, జనగాం కవితా నర్సింహ్మాచారి, సతీష్, పట్నం కపిల్, నీలం రమేష్, రాళ్లబండి కృష్ణాచారి, శ్రీశైలం, ఎంగిలి లక్ష్మణ్,వెంకట్, సంతోష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ దుండగులు జరిపిన దాడిని ఖండిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, నాయకులు సూదగాని శ్రీహరి, పైళ్ల ప్రశాంత్, లోడి మహేష్, గజెల్లి మధు, లోడి వెంకటయ్య, యాస వెంకట్‌రెడ్డి, పరకాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తండ కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, అనంతుల పాండు రంగారెడ్డి, పీసరి తిరుమలరెడ్డి, గడ్డం రమేష్ గౌడ్, ఆలేటి నాగరాజు, నర్సింహులు, సతీష్, శనిగారం ప్రదీప్, శ్రీను, తిరుమలేష్, నరేష్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై దాడి హేయమైన చర్య

రాజాపేట : బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల చేసిన దాడి చేయడం హేయమైన చర్య అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సాధనబోయిన శంకర్, నాయకులు మేకల రమేష్, గవ్వల సిద్దేశ్వర్, పబ్బోజు శ్రీధర్, బీరప్ప, కోయ ఉపేందర్, శ్రీహరి, వేణు, సంగెం వేణు, వెంకటేష్, గణేష్ నాయక్, రంగ నరేష్, పోచంగళ్ల బాబు, నాగపురి బాబు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడి అమానుషం

బొమ్మలరామారం : బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడాన్ని ఖండిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి , నాయకులు ఎలబోయిన రవి శంకర్,బైరగోని మహేష్ గౌడ్,జగ్గర్ల ఆనంద్ గౌడ్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, నర్సింహ గౌడ్, ఎల్లబోయిన భాస్కర్, నర్సింహ రెడ్డి, భరత్, టిల్లు యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని వివేకానంద విగ్రహం చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, వడ్డెమాన్ నరేందర్, కళ్లెం రాజు, బడుగు జహంగీర్, తునికి దశరథ, కృష్ణ, సుభాష్, సముద్రాల శ్రీనివాస్, సురేష్, అయిలి సందీప్, బేరి మహేందర్, రాజు, మహేష్, వెంకటేష్, సృజన్, శ్రీనివాస్, రాజు, శంకర్, స్వామి, మహేష్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడి పిరికిపందల చర్య

మోత్కూరు : బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి పిరికిపందల చర్య అని బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య విమర్శించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు గౌరు శ్రీనివాస్, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, పింగళి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ నిర్మించే వరకు పోరాడుతాం


సమావేశంలో పాల్గొన్న అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ సభ్యులు

భువనగిరి : పట్టణ శివారులోని ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవే దాటడానికి అండర్ పాస్ నిర్మించే పోరాటాన్ని కొనసాగిస్తామని అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటి కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య , కో- కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చందుపట్లలో అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని, ప్రమాదంలో మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, ఆర్ భాగ్య, జనార్దన్, లక్ష్మీ నరసయ్య,రమేష్, కిష్టయ్య, సుందరయ్య, యాదగిరి, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

చౌటుప్పల్ : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు గీతాంజలి పదవీ విరమణ సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు గీతాంజలిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, ప్రదానోపాధ్యాయుడు కె.శివకుమార్, పాఠశాల చైర్మన్ పాలకూర్ల సత్తమ్మ, కోమటిరెడ్డి మాధవరెడ్డి, నర్సింహ్మారెడ్డి, బిక్కు, శ్రీనివాస్, గిరిధర్, నరసయ్య, కిషోర్, వెంకటయ్య, భిక్షపతి, ప్రసాద్‌రావు, కైలాసం, వెంకన్న, రాంబాబు, శ్రావణ్‌కుమార్, మహేందర్‌రెడ్డి, నాగమణి, మాధవీరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మృతురాలి కుటుంబానికి పరామర్శ

అడ్డగూడూరు : మాజీ జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి మాతృమూర్తి చిప్పలపల్లి పెద్ద ఎల్లమ్మ ఇటీవల మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంగళవారం కోటమర్తి గ్రామంలో మృతురాలు ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పాశం విష్ణు వర్ధన్ , పొన్నాల వెంకటేశ్వర్లు, కిరణ్, రవి పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్‌కు నివాళి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వావిళ్లపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్ సంతాప సభను మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనునాయక్, జంగయ్య, వంగూరి సత్తయ్య, ఐతరాజు చంద్రయ్య, మల్లికార్జున్, బుజ్జి, ఐలయ్య, బాలకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

భువనగిరిటౌన్ : నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ హనుమంతరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సురేష్, కవిత, శోభ, జగన్, కిరణ్, జగన్, రాము, రమేష్ ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

చౌటుప్పల్ : రైతు భరోసా పథకం కింద ఏడాదికి ఎకరాకు రూ.15 ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మంగళవారం జరిగిన సీపీఎం మండల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సైదులు, కిష్టయ్య, తడక మోహన్, బొజ్జ బాలయ్య, సుదర్శన్, కొండె శ్రీశైలం, నందీశ్వర్, మధుకృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

టగ్ ఆఫ్ వార్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక


సుధీర్


వంశీకుమార్

అడ్డగూడూరు: మహారాష్ట్రలోని పాల్గర్ జిల్లాలో ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు టగ్ ఆఫ్ వార్ నేషనల్ చాంపియన్ షిప్ పోటీలకు అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన కందూకూరి వంశీకుమార్, లక్ష్మీదేవికాల్వకు చెందిన పనుమటి సుధీర్ కుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రజలు వారికి అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న క్రీడోత్సవాలు

ఆలేరురూరల్ : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు మంగళవారం కొనసాగాయి. ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలదేవి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ స్థాయిలో 8మండలాల నుంచి దాదాపు 800 మంది క్రీడా కారులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల పర్యవేక్షకులు ఆరుట్ల శ్రీకాంత్, మమత, పీఈటీలు పూల నాగయ్య, గడసంతల మధుసూదన్ మాదాసు, జోసెఫ్, ఇందిరా, శోభారాణి, ఎం.నర్సిరెడ్డి. మల్లేషం తదితరులు పాల్గొన్నారు.


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు